# స్వామీ ఆత్మహత్యానంద

"ఏం శిష్యురాలా! నేనొక బ్రహ్మచారిననే విషయం మర్చిపోయావా?"

"స్వామి! తమరు బ్రహ్మచారిగా ఉండాలనే నాకోరిక. కానీ నా విషయంలో ఆపట్టు కొంచెం సడలించండి."

"అదెలా సాధ్యమవుతుందమ్మా? అందరిముందు హనుమంతుడు, నీ దగ్గర మాత్రం గోపాలకృష్ణుడి వేషం వెయ్యడానికి నేనేమన్నా ఊసరవెల్లినా?"

ఆ విధంగా నేనెప్పుడూ అనుకోలలేదు స్వామీ! కానీ, మీరు నా మనసుని ఓల లాడించే కృష్ణుడే. నేను మీకో భక్తమీరాని."

"భక్తమీరా శ్రీ కృష్ణభగవానుణ్ణి మనసుతో వరించింది. నువ్వు కూడా ఏ దేవుణ్ణిగాని, మనిషిగానీ, మనసుతో వరించడంలో తప్పులేదు.

"కానీ, స్వామీ! నా ఏకైక దైవం మీరే. ఈ ప్రపంచంలో పురుషత్వానికి ప్రతీకగా మిమ్మల్ని నేను దర్శిస్తున్నాను. నా మనస్సు, శరీరం మీ పాదపద్మాలకి సమర్పించాలన్నదే నా ఆకాంక్ష. అందుకు మీరు నన్ను అనుగ్రహించాలి."

"ప్రియ శిష్యురాలా! నువ్వెంతచెప్పినా ఈ జీవితంలో నా బ్రహ్మచర్య దీక్షకు భంగం వాటిల్లదు, నువ్వు మేనక వైనా, సరే నేను మాత్రం విశ్వామిత్రుణ్ణి కాదల్చుకోలేదు."

స్వామీ! మరో శకుంతలకి జన్మనివ్వాలని కాదు, నా ఉద్దేశ్యం. క్షణికమైన నా జీవితానికి ఒక సార్థకత, ఒక సాఫల్యం చేకూర్చడానికి నా శరీరంలోని అణువణువూ ఆరాటపడుతోంది. దయచేసి నన్ను నిరాశపర్చకండి."

"బిడ్డా! నీ జీవితం గురించి ఎటువంటి నిర్ణయమైనా తీసుకునే అధికారం నీకుంది. కానీ, నా జీవిత నౌకా గమనాన్ని దిశమార్చే అధికారం మాత్రం నీకు లేదు."

"అది నాకు తెలుసు స్వామీ! అధికార వాంఛ అనేదే నాకు లేదు. నాకు ఎలాంటి

హక్కు అక్కర్లేదు. మీ జివిత నౌకను పాడుచేయాలని కానీ, దాని లక్ష్యం నుంచి వ్యతిచలింపజేయాలని కానీ, నేనెప్పుడూ ప్రత్నించను. దాని అచంచల యాత్ర ముందుకు సాగిపోనివ్వండి. కానీ, ఈ సంసార సాగరంలో మునిగి, సమసిపోయేలోగా, కొంతకాలం, ఆ నౌకను ఆలంబనగా చేసుకొని కాస్త ప్రాణవాయువుని పీల్చనివ్వండి."

"బిడ్డా! ఈ సాగరంలో నౌకలకేం కొరత? ఇంకేదయినా నౌకని ఆశ్రయించు నన్ను ఇబ్బంది పెట్టకు."

"మా అందరికీ నిస్వార్థ జీవితం యొక్క మహత్యాన్ని స్వామి వారే కదా తెలిపారు. నా విషయంలో మీ స్వార్థాన్ని కాస్త సడలింపకూడదా? ఇది మనద్దరి మధ్యనే పరమ రహస్యంగా ఉంటుంది. ఈ ప్రపంచంలో మరే ప్రాణీ దీని గురించి తెలుసుకోలేదు."

"ఏమిటీ, ఇంతకీ నన్ను ఒక దుర్బల బాలుడిగా అనుకుంటున్నావా? నన్ను ప్రలోభింపజేయడం నీ చేతనైన పనేనా?"

"స్వామీ! మిమ్మల్ని ఓడించాలని కానీ, దుర్బలుణ్ణి చేయాలని కానీ, నా ఉద్దేశ్యం కాదు. మీరొక బలవంతుడిగా, శక్తిమంతుడిగా శక్తి దుర్గంగా కొనసాగాలనే నా అభిలాష, కానీ, ఆ శక్తి దుర్గంలో కొంతసేపు ఈ దుర్బలకు కాస్త చోటు ఇవ్వాలని నా ప్రార్థన."

"బిడ్డా! నీవు నీ మనసుని సరిగా నియంత్రించకపోతే, నా శక్తి దుర్గంలో నీకు స్థానముండదు. అదీగాక, ఇటువంటి కోరికలు పెంచుకుంటున్న ఒక స్త్రీ ఈ ఆశ్రమంలో ఉండటం కూడా సమంజసం కాదు. వెంటనే, నీ శారీరకావసరాలు తీర్చుకునే మార్గాలు వెతుక్కో. ఈ ఆశ్రమమం నాలుగ్గోడల మధ్య ఆశ్రమవాసులకు లభ్యమయ్యేది ఆధ్యాత్మికోన్నతి మాత్రమే. నిన్ను నేను నిష్కాసనం చేయటంలేదు. అత్మ సంయమనం పాటించడం నీ వల్ల కాదంటే, చిరునవ్వుతో రెండు చేతులు చాచి, నీకు స్వాగతం పలకడానికి ఎదురుచూస్తున్న, బాహ్యప్రపంచపు సుఖానుభవాలు ఆస్వాదించడానికి, నీవు వెళ్ళిపోవచ్చు. ఈ జీవితంలో సంతృప్తి పొందలేని ఒక వ్యక్తికి, ఆత్మ సాక్షాత్కారమనేది అతి విదూరమైన ఒక విషయం. క్షణికమైన శారీరక సుఖము, అనంతమైన పరమానందము. ఈ రెండూ విభిన్నదశల్లో వెడతాయి బాలికా!"

"మీ ప్రభాషణం చాలా కర్ణామృతంగా ఉంది. కానీ, నేను ఇపుడు వచ్చినది దాని కొరకు కాదు. సాధారణంగా ఏ స్త్రీ అయినా ప్రేమభిక్షకై పురుషుడి దగ్గరికి వెళ్ళదు. ఎంతో కాలంగా, స్వామి స్పర్శకోసం, నాశరీరం తపిస్తూంది. తీవ్రమైన ఈ అనురాగాగ్నిలో నామనసు దహించుకు పోతోంది. నామనసుని శరీరాన్ని చల్లబరచాలంటే, మీ ప్రేమ జలం చిలకరించాలి."

"ఇంతచైకబారు ఇంద్రజాలం నాదగ్గర పనిచేయదు. ఇవి చూడటానికి, ఆస్వాదించ డానికి, కక్కుర్తిపడే వాళ్ళెంతో మంది ఈ ఆశ్రమం బయట ఉంటారు.

"మీ పొందు కావాలన్న ఒకే ఒక అపరాధం వలన నేనొక బజారు వేశ్యగా మారాలని స్వామి నన్ను ఉపదేశిస్తున్నారా? ఈ జీవితానికి నాకు వేరొక మగవాడు అక్కర్లేదు. ఈ మనసూ శరీరం రెండూ మీ పాదపద్మములకే అర్పిస్తున్నాను. వీటిని స్వీకరించడం, తిరస్కరించడం, మీ ఇష్టం, మంచి ఆరోగ్యం గల స్త్రీ పురుషుల మధ్య నున్న ఈ బంధం గురించి బయట వేరెవరికీ తెలియకుండా మనం జాగ్రత్తపడితే చాలు కదా! మీకు బ్రహ్మచర్యభంగం ఇష్టం లేదంటే అది జరగనివ్వద్దు. మీరు నా శరీరాన్ని ప్రేమిస్తేచాలు. ప్రేమ పూర్వకంగా నన్ను ఒకసారి పరిరంభణంచేయండి. మీ కరవల్లరిలో నన్నూ, నా ఉచ్ఛ్వాస నిశ్వాసాలని బంధించండి."

"బాలికా! ఈ విధంగా నాతో మాట్లాడకూడదు. నువ్వెన్ని చెప్పినా, నిన్ను ఒక శిష్యురాలిగా తప్ప, మరో రకంగా నేను చూడలేను."

"స్వామీ! నేను మరేమి కోరడంలేదు. నన్ను మీ ప్రియ శిష్యురాలిగా చేసుకుంటే చాలు. ప్రియశిష్యులకి లభించే ప్రేమా వాత్యల్యాలు నాకు ప్రసాదించండి."

"ఇప్పటివరకూ నా నుండి నీవు పొందుతున్నది అవే. అందుకే కదా, అయుక్తమైన నీ మాటలు భరిస్తున్నాను."

"కేవలం మీరు వింటే, కంటేచాలదు. మీ స్పర్శాసుఖం నాకు కావాలి. స్వామీ! నన్ను ఒకసారి తాకి చూడండి. నా వళ్ళంతా కాలిపోతోంది. నా కామదాహానికి కాస్త శమనం కావాలంటే...ఈ కాలిపోతున్న తనువు చల్లబడటానికి మీ అంగులీస్పర్శ అనే ఔషధం చాలు."

"అరిషడ్వర్గాలను జయించవలసిన నాలింటి సన్యాసికి క్రోధం భూషణం కాదు. నా మనసు నిలకడ తప్పడం నాకిష్టం లేదు. కానీ, దేనికయినా ఒక హద్దుండాలి కదా! ఇక ఒక్క క్షణం ఆలస్యం చేయకుండా నీవు ఇక్కణ్ణించి బయటకి వెళ్ళడమే మంచిది. ఈ చర్చను కొనసాగించడం నాకు ఇష్టం లేదు లే! బాలికా! లే! నువ్వు వెంటనే బయటికి వెళ్ళకపోతే, నేనే ఎవరినయినా పిలిచి నిన్ను బలవంతంగా పంపించాల్సి వస్తుంది. అలా జరిగితే నువ్వు ఈ రోజే ఆశ్రమాన్ని వదిలి వెళ్ళాల్సి వస్తుంది."

కామపారవశ్యంలో నున్న ఆయువతిలో, అత్తరుణంలో జ్వలించినది కామక్రోధం. ఆమె శరీరంలో వ్యాపితమై ఉన్న తాపం, ఆమె కండ్లలో కేంద్రీకృతమయ్యింది.

"స్వామీ! మీకు ఆడవారి గురించి ఏమీ తెలియదని, నాకు ఇప్పుడు అర్థమయ్యింది. ప్రేమరంగంలో తిరస్కృతయైన స్త్రీ పగపట్టిన పాము వంటిదికాదు. గాయపడిన బెబ్బులి వంటిది. స్త్రీ ప్రతీకారాగ్నిలో సామ్రాజ్యాలే కాలి భస్మమయ్యాయి. అలాంటప్పుడు అజం లాంటి మీ వినయం ఏమవుతుంది?" అంటూ ఉగ్రకోపంతో ఆమె ఆ గదినుంచి బయటకి నడిచింది.

మరుసటిరోజు మధ్యాహ్నం రెండున్నర గంటలకు ఒక సబ్-ఇన్‌స్పెక్టర్ కొంతమంది పోలీసులతో జీపులో వచ్చి స్వామీజీని తీసుకువెళ్ళారు. పోలీసులను అడ్డగించడానికి వచ్చిన ఆశ్రమవాసులను, స్వామీజీ శాంతివచనాలతో నియంత్రించారు. తమ సర్వస్వమైన గురువర్యుడిని పోలీసులు తీసుకెళ్ళడానికి కారణాలేమిటని వారు భయాందోళలతో తెలుసుకోవాలని ప్రయత్నించగా పోలీస్‌స్టేషన్‌కు వచ్చి తెలుసుకోమని సబ్-ఇన్‌స్పెక్టర్ ఆదేశించాడు.

ఆశ్రమవాసులందరూ కంగారుగా ఐదారు కిలోమీటర్ల దూరంలో ఉన్న పోలీసు స్టేషన్‌కి పరుగెత్తి వచ్చారు. ఆశ్రమ వాసులందరూ కలిసి స్వామీజీ విడుదల కొరకు సామూహిక ప్రార్థనలు చేశారు.

తత్ఫలితంగా, అదే రోజు సాయంత్రం, స్వామీజీ ఒక ప్రయివేటు బస్సులో పోలీస్‌స్టేషన్‌కి వెళ్ళిన శిష్యబృంద సమేతంగా, ఆశ్రమానికి తిరిగి వచ్చారు. కేవలం,

అనుమానంపైనే స్వామీజీని అరెస్టుచేశారని పశ్చాత్తాప పడిన ఆ సబ్-ఇన్‌స్పెక్టరే, స్వామీజీని ఆశ్రమవాసులని, ఒక ప్రైవేటు బస్సు ఏర్పాటుచేసి, తిరిగి పంపించాడట. సబ్-ఇన్‌స్పెక్టర్ ఈ దురదృష్టకర చర్య తానై ఉద్దేశ్యపూర్వకంగా తీసుకున్నది కాదు. తనపై అధికారి ఫోన్‌లో ఆజ్ఞాపించిన ప్రకారం, ఆశ్రమవాసిని ఆయిన సమలత అనే స్త్రీ ఇచ్చిన ఫిర్యాదు నమోదు చేసుకోక తప్పలేదు. ఫిర్యాదు నమోదు చేసిన తరువాత, నిందితుణ్ణి కనీసం నామమాత్రంగానైనా అరెస్టు చేయకుండా ఉండటం బాగుండదు కదా! ఒక లౌకిక ప్రజాస్వామ్య ప్రభుత్వమున్న ఆ రాష్ట్రంలో ఒక హిందూ స్వామీజీని అవమానపరచడం, హిందువు కాని పై ఆఫీసర్ తన పరమకర్తవ్యంగా భావించాడు. కాబట్టి హిందువైన ఆ సబ్-ఇన్‌స్పెక్టర్ తన టోపీ కాపాడుకోవడానికి, ఎంతో అయిష్టంతో ఆ పని చేయవలసి వచ్చింది.

ఆశ్రమవాసులందరూ, పోలీసుస్టేషన్‌ను చుట్టుముట్టి చివరకి కాల్పులు జరపాల్సిన పరిస్థితి వచ్చేటప్పటికి, స్వామీజీని జామీనుపై విడుదల చేయవలసి వచ్చిందని చెప్పేటప్పుడు, ఆ సబ్-ఇన్‌స్పెక్టర్‌పై విధి నిర్వహణా లోపారోపణేది మోపడానికి వీల్లేదు.

బస్సులో తిరిగి వచ్చేటపుడు స్వామీజీ తన శిష్యులందరికి ఆత్మసంయమనం పాటించమని కోరారు.

“ఏ సంఘటనైనా జరగాల్సినపుడు అది జరిగి తీరుతుంది. శక్తిమంతులైన ఆ సూర్య చంద్రులు, తమకి గ్రహణాలు పట్టకుండా ఆపుకోగలరా? దేవతలకీ, అవతార మూర్తులకే కష్టాలు తప్పనప్పుడు, మానవమాత్రులమైన మనకు ఏం జరిగినా సహించక తప్పదు కదా! ఈ నాటి ఈ సంఘటనపై మీరెవరూ దుఃఖించవద్దు. క్షోభించవద్దు. ఎందుకంటే, మరింత దుఃఖదాయకమైన సంఘటనలు ముందు ముందు జరగబోతున్నాయి. వాటిని ఎవరూ ఆపలేరు. ఈ ప్రపంచంలో ఏదీ శాశ్వతంకాదు. మనమందరం, పర్మనెంటు పోస్టులు ఉన్నవాళ్లమే. సమయమొచ్చినపుడు పరలోక సందర్శనం చేయక తప్పదు. అది దైవ నిర్ణయం ప్రకారమే జరుగుతుంది. ఈ రాత్రి రెండు వీసాలు సిద్ధమవుతాయని నేను అనుకుంటున్నను.”

స్వామీజీ చేసిన ప్రసంగంలోని చివరిమాటలు, ఎవ్వరికీ సరిగ్గా బోధపడలేదు. ఆశ్రమానికి చేరిన తరువాత, వారంతా చిన్నచిన్న గుంపులుగా కూడి ఆ విషయం చర్చించారు.

"ప్రమాద స్వామీజీ! ఈ రాత్రి రెండు వీసాలు తయారవుతాయని స్వామీజీ అన్న మటల్లో ఆంతర్యం ఏమిటి?"

"దుర్గ్రాహ్యానందా! నీకది అస్సలు అర్థం కాలేదు కదా! అయితే, నీకు ఇంకో పచ్చినిజం చెప్తాను. అదేమిటంటే, ఎంత ఆలోచించినా నాకు కూడా అది అర్థం కాలేదు."

ఆ గుంపులో మూడో వాడైన త్రిగుణానంద స్వామీజీ, మొదటి ఇద్దరి మాటలు అర్థంకాక, నావ్వాలా, వద్దా అనే సందిగ్ధావస్థలో పడ్డాడు. ఆశ్రమమంతా విషాదఛాయలు కమ్ముకున్న పరిస్థితిలో నవ్వడమా! శివశివా! నవ్వులాటలా! నమశ్శివాయ! నమశ్శివాయ!

"ప్రమాద, దుర్గ్రాహ్యులారా! గురూజీ, ఎంతో గహనమైన విషయాన్ని ఉద్బోధించారు. అతికీలకమైన ఒక వేదాంతమర్గాన్నే ఆయన ప్రస్తావించారు. మానవజీవిత నిరర్థకత గురించి, నిత్యనైరాశ్యగర్తలలో నుంచి, ఉన్నమనోన్ముఖమై, అనిత్యత యొక్క అపార శిఖరాలని అదిరోహించడం గురించి వారు బోధించారు. పామరకోటి..'' అని అతను కొనసాగిస్తుండగా......

"త్రిగుణానంద యతివర్యులూ! ఇలా ఎవరికీ ఏమీ అర్థం కాకుండా వడివడిగా, జడివానలా ఏవేవో వాక్యాలు ఘోషయాత్ర జరిపితే మీరు గొప్పవారవుతారని అనుకుంటున్నావా? కొరుకుడు పడని పదాలను ఇలా వాడుతుంటే మీ నోట్లో ఉన్న మిగిలినపళ్ళుకూడా ముక్కలవుతాయి. ఆ తర్వాత మీరేం మాట్లాడినా, పళ్ళులేని ముసలివాడి నోట్లోంచి వచ్చేటటువంటి బుస్.....బుస్....అనేశబ్దం మాత్రమే వస్తుంది. ఇలాంటి పదకసరత్తులు, ప్రభుత్వాధికారుల లేదా పెద్దపెద్ద కంపెనీ ఎగ్జిక్యూటివ్‌ల చర్చాగోష్ఠులతో జరుగుతాయి. అక్కడ మాట్లాడేవారి అసలు విషయ పరిజ్ఞానం లేదు. అక్కడ ఎవరిది పైచేయి అంటే, "జార్గన్" అనబడే, అటూ ఇటూ పొందిక లేని, నిర్లింగ పదాలు వాడే వాళ్ళని మీకు తెలుసా! ముఖ్యమైన విషయాలల్లో కూడా కనీస జ్ఞానం లేని వాళ్ళూ సర్వీసులో ఉండగా ప్రజలకు పనికొచ్చే పనులేమీ చేయనివాళ్ళూ సత్యసంధత అనే గుణానికి, ఆమడ దూరం అవతలే ఉన్నవాళ్ళు కూడా, చలా గొప్పగా వాడే ఒక పోలీస్ జార్గన్ ఉంది. అదే ప్రొఫెషనలిజమ్ అనబడే సర్వలోపసంహారి. ప్రతీ పోలీసాఫీసరూ ప్రొఫెషనల్ కావాలట. వేరే గుణమేది లేకపోయినప్పటికీ ప్రొఫెషనలిజమ్ ఉన్న అధికారే సమర్థుడని వాళ్ళ

అభిప్రాయం." అని ఉపోద్ఘాతరూపేణా తన ప్రసంగ ధోరణిలోని ప్రథమ పాదం సమర్పించాడు. ఖాకీత్యజించి కాషాయం స్వీకరించిన పోలీసు వెంకట "స్వామి".

"అయ్యో! మనకు తెలియని విషయాలనలా వదిలేయ్యండి. ఈ వాక్యకసరత్తుల వలన ప్రయోజనమేమీ ఉండదు. ఈ రాత్రి అశుభకరమైన రెండు సంఘటనలు జరగబోతున్నాయని స్వామీజీ నుంచి మనకు సూచనలు వచ్చాయి. అవేమిటోనని ఆలోచించి, తల బద్దలుకొట్టుకునే వాళ్ళు రాత్రంతా మేలుకునే ఉండవచ్చు. కనీసం, మిగిలిన వాళ్ళయినా నిద్రపోకూడదా?" అని అడుగుతూ ప్రాయోగిక జ్ఞానమూర్తి విరమించగా, ఇంకొంతమంది అతన్ని అనుసరించారు. కానీ, వాచక విరేచనంతో అప్పటివరకూ తృప్తి పొందని కొంతమంది, జుగుప్సాకరమైన వారి అభ్యాసాలకు స్వస్తి పలుకలేదు.

రాత్రి ఎన్ని యామాలు గడిచాయో తెలియదుకానీ, తెల్లవారుజాము మూడుగంటల ప్రాంతంలో స్వామీజీ కుటీరం నుంచి వచ్చిన ఏడుపు, నిశ్శబ్దత దట్టంగా ఆవరించి ఉన్న ఆ ఆశ్రమ వాతావరణంలో ఒక శతఘ్ని ప్రేలుడిలా వినిపించింది. అక్కడికి పరిగెత్తి వెళ్ళినవాళ్ళు, మధుర మందహాసాన్ని తన ప్రశాంత వదనంతో ప్రసరింపజేసి, నిత్యనిద్రను ఆలింగనం చేసి సాయుజ్యం పొందిన ప్రియ గురునాథుడి అచేతన శరీరాన్ని దర్శించారు. స్వామీజీ పరమపదప్రాప్తి గురించి మొట్టమొదట తెలుసుకున్న ఒక ప్రియశిష్యుడు, ఆచార్యుని తల్పం వద్ద కనిపించిన నిద్రమాత్రల సీసాని మరెవరికీ తెలియకుండా తీసి దాచిపెట్టాడు.

ఆశ్రమవాసులైన కొంతమంది స్త్రీ, పురుషుల్లో తాపసగుణంపక్కకి తొలగగా రాక్షసగుణం ప్రచండతాండవమాడింది. తమ ప్రత్యక్షదైవమైన గురువర్యుల అకాల మరణానికి కారణభూతమైన సుమలతా దేవి గదిలోనికి వారు ఒక సుడిగాలిలా దూసుకొని వెళ్ళారు. కొంతమంది ఆమెపై ప్రహారవర్షం కురిపిస్తూ ఉంటే, ఇద్దరు ముగ్గురు ప్రశ్నల శరవర్షానికి కూడా గురి చేశారు. వెక్కివెక్కి ఏడుస్తూ ఆమె ఇచ్చిన ప్రస్తావననా శకలాలే ఆమె మరణ వాఙ్మూలం అయింది. అదంతా ఒకరు టేప్‌రికార్డర్‌లో రికార్డు చేశారు. ఆ రికార్డింగ్ పూర్తి కావడంతో పాటు, ఆమె నోటిమాట కూడా నిలిచిపోయింది... ఆమె శరీరం నిశ్చలమైంది...ఆమెకళ్ళు అనంతతవైపు కేంద్రీకృతమై చచ్చిపైకి తేలిన రెండు చేపల్లా ఉండిపోయాయి.

ఆ విధంగా రెండు సీసాల గురించి, స్వామీజీ చెప్పిన ప్రవచనం సార్థకమైంది.

సుమలతాదేవీ మరణవాఙ్మూలం ఏమిటి?

స్వామీజీపై అణచుకోలేని కోపం పుట్టుకురావడంతో వారిని నాశనం చేయ్యాలని ఆమె నిర్ణయించుకుందట. ఊర్వశి శాపం, అర్జునుడికి వరంగా పరిణమించినట్టు అవి ఉండటంవల్ల, స్వామీజీని చిరుశాపాలతో కానీ, అసభ్య వచనాలతో కానీ నొప్పిస్తే చాలదని, ప్రతీకారమనే తన మూడోకంటి నుంచి అగ్నిలో భస్మీకరించాలని ఆమె శపథంచేసిందట.

కార్యసిద్ధి కొరకు ఆమె సమీపించినది, ఖాసింఖాన్ అనే యువ డి.ఎస్పీని. తనకు జరిగిన అవమానం గురించి అతనికి వివరంగా చెప్పింది. మొదట నుంచీ, స్వామీజీ గారి ఆమోఘమైన జనాకర్షణ గూర్చి, వారికున్న మంచిపేరును గూర్చి, అతనికి అసూయగా ఉండేది. స్వామీజీగారి ఆశ్రమాన్ని ధ్వంసం చేయాలని అతనికి చాలా కాలం నుంచీ కోరిక.

"నీలాంటి ఒక అందమైన యువతికి ప్రేమభిక్ష ప్రసాదించడానికి నిరాకరించిన ఆ దొంగసన్యాసి ఒక మగవాడేనా?" అని స్త్రీ పక్షపాతియైన ఆ పోలీసు అధికారి గర్జించాడు.

సుమలతకి ఆ మాట ఎంతో ఊరటని, సంతోషాన్ని కలగజేసింది.

"కానీ, అతన్ని లోపల పెట్టడానికి తగిన కారణమేదయినా ఉండాలి కదా! నిన్ను మానభంగం చేయడానికి ప్రయత్నించాడని చెప్పి అతన్ని అరెస్తుచేస్తే, అది పెద్దపెద్ద గొడవలకి దారి తీస్తుంది. జనం అది నమ్మరు. బలత్కారం జరిగినట్టు, సరియైన ఆధారాలుంటే మాత్రం అతన్ని కస్టడీలోకి తీసుకోవటం ఏమంత కష్టం కాదు. కానీ, దానికి బలాత్కారం జరగాలి కదా! ఒక డాక్టరు నిన్ను పరీక్షచేసి, ఆధారాలున్నట్టు సర్టిఫికెట్టు ఇవ్వాలని. అదెలా సాధ్యం?" అని పోలీసు డిపార్ట్‌మెంట్‌లో ఎక్కువకాలం అనుభవ జ్ఞానం లేని ఆ యువ డి.యస్పీకి ఒక పెద్దసవాలు ఎదురైంది.

మురుక్షణంలో సుమలత, ఆప్రశ్నకి జవాబుని అందించింది.

"ఆ ఆధారాలు సృష్టించడం మీరనుకుంటే కాదా.....!" అని ఆమె మంత్రించినపుడు, అతనికి స్వర్గం లభించినట్టయింది. సుమలత సమయోచిత బుద్ధికుశలతని మెచ్చుకుంటూ, ఆమెకి వెంటనే ఒక ముద్దివ్వాలని అతనికి అనిపించింది. వెంటనే, ఆ జంటని, తన భూజాలమీద వహించి, ఒక మారుతి జిప్సీ ఏదో దిశకి సాగిపోయింది. తన చేతిలోని

గింజ, కిందనున్న నదీప్రవాహంలో పడిపోయిన బాధతో ఉన్న ఒక ఉడుతలా, ఆ జీపుడ్రైవరు డి.యస్పీ ఆఫీసు దగ్గరే ఉండిపోయాడు.

దాని తరువాత సుమలత పోలీసుస్టేషన్‌కి వెళ్ళి ఏడుస్తూ ఇచ్చిన ఫిర్యాదు మీద, ఆమెను వైద్యపరీక్షకు పంపిస్తే, బలాత్కారం జరిగినట్టు రుజువు కావడం వల్ల, ఇనస్పెక్టర్‌కు స్వామీజీని అరెస్టుచేయక తప్పలేదు.

రెండు దుర్మరణాలు జరిగినట్టు సమాచారం అందడంతో, ఇన్‌స్పెక్టర్ ఉదయమే ఆశ్రమానికి చేరుకున్నాడు. స్వామీజీగారి నిర్యాణం గురించి అనుమానించాల్సినదేమీ లేదని, వారు సమాధిపొందారని, ఆశ్రమవాసులందరూ ముక్తకంఠంతో అభిప్రాయం వెలిబుచ్చడం వలన, ఇన్‌స్పెక్టర్‌కు కూడా, ఆ విషయాన్ని అంగీకరించాల్సి వచ్చింది. సమాధిపొందిన ఆ పరమగురువు గార్ని, స్నానంచేయించి, చందన లేపనం కావించి, పద్మాసనంలో కూర్చోబెట్టి ఉంచారు. చనిపోయారని తెలిసిన వెంటనే, ఈ కార్యక్రమాలన్నీ చేయడం వలన, స్వామీజీ సమాధి పొందినట్టే కనబడ్డారు. అదీకాక, స్వామీజీ శిష్యుడైన ఒక ప్రభుత్వ డాక్టరు, స్వామీజీని పరీక్షించి, వారు సమాధిపొందారని, మరణానికి కారణం హృదయస్తంభనం అని సర్టిఫికెట్టు ఇవ్వడం జరిగింది.

సుమలత మరణం గురించి విభిన్న అభిప్రాయాలు ఏర్పడలేదు. అది ఒక హత్య అని అందరూ ఒప్పుకున్నారు. కానీ ఇంతవరకూ తన సర్వీసులో లేని అనుభవం ఆ ఇన్‌స్పెక్టర్‌కు ఈ కేసులో ఎదురైంది. సాధారణంగా ఏ హత్య కేసులోనయినా, నేరం తానే చేసానని ఏ ఒక్కరూ ఒప్పుకోరు. కానీ, ఆశ్రమంలోని అంతేవాసినులైన ముప్ఫై అయిదుగురు సన్యాసినుల్లో ప్రతి ఒక్కరూ ఈ నేరాన్ని చేసినట్టు ఒప్పుకున్నారు. అలా అయినా ఫర్వాలేదు. ముప్ఫై అయిదుగురిని కూడా కస్టడీలోకి తీసుకోవచ్చు. కానీ, ఆ ఇన్‌స్పెక్టర్‌కు వచ్చిన చిక్కల్లా ఆ ముప్ఫై అయిదుగురిలో ప్రతీ ఒక్కరూ ఒకే మాటని వల్లించడం.

“ఆమెని కొట్టిచంపినది నేనే. ఇందులో వేరెవరి ప్రమేయం లేదు” అని ఒకరు చేప్తే ఫర్వాలేదు. కానీ ముప్ఫైఅయిదుగురు కూడా ఇలాగే చెబితే, పాపం ఆ పోలీసువాడు మాత్రం ఏం చేస్తాడు?

"మీలో కనీసం ఒకరిద్దరైనా లేదా ఎక్కువంటే అయిదుగురైనా కలిసి నేరం ఒప్పుకుంటే పర్వాలేదు. కానీ, మీ ముప్ఫై అయిదుగురు ఇలా చెబితే నేనేంచేయాలి? మీ అందర్నీ అరెస్టుచేయాల్సివస్తుంది. అని పిచ్చెక్కినట్టు, ఆ ఇన్స్పెక్టర్ చెప్పగా, అరెస్టుకి సిద్ధపడి ఆ ఆడవాళ్లందరూ ముందుకు వచ్చారు. చివరకి సజీవంగా ఉన్న ఒక్క స్త్రీనైనా కస్టడీలోకి తీసుకోకుండా, సుమలత మృతదేహాన్ని మాత్రమే తీసుకువెళ్ళగలిగాడు ఆ ఇన్స్పెక్టర్. పై అధికారులను సంప్రదించిన తరువాత, మిగతా చర్యలు తీసుకోవడమే సమంజసం అని అతనికి అనిపించింది.

సుమలత మరణవాఙ్మలపు టేప్ ద్వారా వివరాలు తెలుసుకున్న ముఖ్యమంత్రి, డి.యస్పీఖాసింఖాన్ని సస్పెండ్ చేశారు.

ఆరునెలల సుదీర్ఘ పరిశోధన తరువాత, సుమలత హత్యకేసు కనుక్కోవబుల్ కాదని, పోలీసులు రాసిపడేశారు.